# ప్రజాపక్షం

PRAJAPAKSHAM

స్తంభాద్రి భద్రాద్రి

సోమవారం | 22 | ఏప్రిల్ | 2024 పేజీలు 7


## సంక్షేమం నుంచి
# సంక్షోభంలోకి తెలంగాణ




**-గందరగోళం సృష్టించేందుకే అసత్య ప్రచారాలు**
**-దాడి కల్పన కథపై సిబిఐ విచారణకైనా సిద్ధం**
**-మీడియా సమావేశంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్**
**-అభివృద్ధి చేసిన ఘనత బిఆర్‌ఎస్ దే : ఎంపి రవిచంద్ర**
**-గ్యారెంటీలు, వారెంటీలు గల్లంతు : నామ**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం సంక్షేమం నుంచి సంక్షోభం వైపు తిరోగమనంలో పయనిస్తుందని బిఆర్‌ఎస్ నేతలు ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక ముఖ్యమంత్రి తిట్ల దండకం మొదలుపెడితే మిగిలిన వారు ప్రజలను ఏమార్చి అసత్య ప్రచారాలతో రాజకీయాలను పక్కదారి పట్టిస్తున్నారని వారు ఆరోపించారు. ఆదివారం స్థానిక తెలంగాణ భవన్‌లో ఎంపి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, పార్లమెంటు బిఆర్‌ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, బిఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎంఎల్‌సి తాతా మధుసూదన్ బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. మీడియా సమావేశంలో పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయాలను పక్కదారి పట్టించేందుకు వ్యక్తిత్వ హననానికి

మిగతా 2లో..

# ఆదిపత్యం కోసం దాడులు



**-ప్రశాంత గ్రామంలో చిచ్చు**
**-కాటమయ్య సాక్షిగా హత్యాయత్నం**

**ప్రజాపక్షం/ బోనకల్ :** ఆధిపత్యం కోసం ప్రశాంత గ్రామంలో చిచ్చుపెట్టాడు మాజీ సర్పంచ్ భర్త. దాడికి పవిత్రమైన దేవాలయాన్ని ఎంచుకోవడం శోచనీయం. గ్రామంలో తనను ఎవరు పట్టించుకోవడం లేదని పరపతి రోజు రోజుకు దిగజారడంతో దాడుల ద్వారా గ్రామంలో ఆదిపత్యాన్ని చెలాయించాలని దాడులకు పూనుకున్నాడు. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని మోటమర్రి గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం ఉంటుంది. ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్నా గ్రామంలో ఘర్షణ వాతావరణం ఉండేది కాదు. కానీ మాజీ సర్పంచ్ భర్త ఇటీవల వరుస ఘర్షణలకు కారణమవుతున్నాడన్న

మిగతా 2లో..

# గాలి వాన బీభత్సం



**-ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉరుములు, పెను గాలులతో కూడిన వర్షం**
**-పలు చోట్ల వడగండ్లు.. నేల కూలిన చెట్లు**
**-అక్కడక్కడ పంటలకు నష్టం**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** అప్పటి వరకు భగభగలాడిన సూర్యుడు సాయంత్రానికి ఒక్కసారిగా చల్లబడ్డాడు. పెను గాలులతో కూడిన వర్షం తీవ్ర ఇబ్బందులు పెట్టింది. ఈ వర్షం ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా కురిసింది. ఏజెన్సీలో వడగండ్లు పడ్డాయి. ఇల్లందు, కొత్తగూడెం, పినపాక ప్రాంతాల్లో గాలి తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఖమ్మం, మధిర, సత్తుపల్లి, వైరా, ఖమ్మం రూరల్ ప్రాంతాల్లో సైతం గాలి దుమారానికి చాలా చోట్ల ఇండ్ల పై కప్పులు లేచిపోయాయి. అక్కడక్కడ మిర్చి, ధాన్యం తడిసిపోయాయి. అనుకోకుండా వర్షం రావడంతో రైతులు రక్షణ చర్యలు చేపట్టే లోపే ఏజెన్సీ ప్రాంతంలో మిర్చి తడిసిపోయింది. పలు చోట్ల ధాన్యం కూడా తడిసింది. ఆదివారం రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం ఎనిమిది గంటల నుంచే సూర్యుడు భగభగలాడాడు. తీవ్రమైన ఉక్కపోత, వడగాలికి ప్రజలు అల్లాడారు. సాయంత్రం ఐదు గంటల వేళ ఒక్కసారిగా వాతావరణంలో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. భయంకరమైన గాలి దుమారంతో వర్షం కురిసింది.







# సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

(మొదటిపేజీ తరువాయి)

పూనుకున్నారని ఆరోపించారు. సుఫారి కల్చర్ ఖమ్మంజిల్లాలో ఉందా అని ఆయన ప్రశ్నించారు. శాంతియుతంగా పదేళ్లు పాలన సాగించిన చరిత్ర బిఆర్ఎస్‌ది అని హామీలు అమలు చేయకుండా ప్రజలను ఏమార్చేందుకు ఒక్కోసారి ఒక్కో కథను సృష్టిస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో దాడి చేస్తే సానుభూతి ఎవరికి వస్తుందో ప్రజలకు తెలుసునని, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించే ముసుగు వీరులు త్వరలోనే బయటకు వస్తారని ఆయన తెలిపారు. గోబెల్స్‌ను మించిన ప్రచారం చేస్తున్నారని ఎవరి వల్ల ఎవరికి హాని ఉందో టికెట్ కోసం పోటీ పడుతున్న ఆ మూడు కుటుంబాలే తేల్చుకోవాలని అజయ్‌కుమార్ తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి, ఎంపి నామకు ఓట్లు తగ్గించే కుట్రలో భాగంగానే దాడి, కుట్ర అంటూ ప్రచారం ముందుకు తీసుకు వచ్చారన్నారు. ఎంపి నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్యారెంటీలు, వారెంటీలు అన్ని మరుగున పడ్డాయన్నారు. కరువును సృష్టించింది కాంగ్రెస్సేనని ఆయన తెలిపారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహించి ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని నెల రోజుల ప్రచారంలో ప్రజల నుంచి విపరీతమైన ఆదరణ లభించిందన్నారు. పార్లమెంటులో తెలంగాణ గొంతుక వినిపించేందుకు బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ అలవికాని హామీలతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ వంచించిందని నమ్మి ఓటేస్తే నీళ్లు, విద్యుత్ అందించే పరిస్థితి లేదని దళితబంధు అటకెక్కిందని ఆయన తెలిపారు. టెలిఫోన్ ట్యాపింగ్ లాంటి కథలు అల్లుతున్నారని ఇప్పుడు పువ్వాడ అజయ్ కుట్ర అంటూ దాడి కథను అల్లారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలోప్రజలు లేరని అన్ని వర్గాల ప్రజలు బిఆర్ఎస్‌ను ఆదరిస్తున్నారని ఖమ్మం సహా 12 స్థానాల్లో బిఆర్ఎస్ గెలుపు తథ్యమన్నారు. ఎంఎల్‌సి తాతా మధు మాట్లాడుతూ కాంగ్రెస్ హత్యా రాజకీయాలకు పూనుకుంటుందని నారాయణఖేడ్‌లోని సింగారపు తండా కు చెందిన శ్రీను నాయక్ హత్యను బిఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. కాంగ్రెస్ పాలనలో నీటి ఎద్దడి పెరిగి బోరు బండ్ల చప్పుళ్లు ఎక్కువయ్యాయన్నారు. మంత్రులు తమ నియోజక వర్గంలో మెజార్టీ తగ్గుతుందేమోనన్న భయంతో కొత్త కథలకు తెర లేపుతున్నారని ఆయన ఆరోపించారు. మీడియా సమావేశంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు డోకుపర్తి సుబ్బారావు, వీరయ్య, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఉపాధ్యాయుడు గంగసాని శ్రీనివాసరావు



**ప్రజాపక్షం/ బోనకల్ :** సుదీర్ఘ కాలం ఉపాధ్యాయునిగా సేవలు అందించిన గంగసాని శ్రీనివాసరావు ఆదర్శ ఉపాధ్యాయుడని ఆయన సేవలు చిరస్మరణీయమని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షు లు కె. జంగయ్య తెలిపారు. ఇటీవల మృతిచెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు, యుటిఎఫ్ సభ్యుడు గంగసాని శ్రీనివాసరావు సంస్మరణ సభ ఆదివారం మండల పరిధిలోని బోనకల్ గ్రామంలో జరిగింది. సంస్మరణ సభలో జంగయ్య మాట్లాడుతూ వైరా మండలం పాలడుగు పాఠశాలలో పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన శ్రీనివాసరావు మరణం విద్యారంగానికి తీరని లోటన్నారు. వృత్తిపట్ల ఎంతో క్రమశిక్షణ కలిగి అంకిత భావంతో విద్యార్థుల ఉన్నతికి ఆయన కృషి చేశారని జంగయ్య తెలిపారు. శ్రీనివాసరావు ఎక్కడ పని చేసినా ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి నుంచి శ్రీనివాసరావు కుటుంబానికి ఆరు లక్షల రూపాయల నగదు అందజేశారు. అంతకు ముందు యుటిఎఫ్ నాయకులు శ్రీనివాసరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో యుటిఎఫ్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి, పారుపల్లి నాగేశ్వరరావు, రంజాన్, ఉద్దండు, షరీఫ్, గుగులోత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిపత్యం కోసం దాడులు

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపణలు వినవస్తున్నాయి. గ్రామంలో కంఠ మహేశ్వర స్వామి ఆలయాన్ని పునరుద్ధరించాలని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. ఇందు కొరకు ప్రతి గడప నుండి చందాలు వసూలు చేసి పునః నిర్మాణం దాదాపు పూర్తి చేశారు. ఈ నెల చివరిలో ప్రతిష్టా మహోత్సవాన్ని నిర్వహించాలనుకుంటున్న సమయంలో మాజీ సర్పంచ్ భర్త మందా వెంకటేశ్వర్లు (చిన్నబ్బాయి) ఆదివారం దేవాలయం వద్దకు చేరుకుని పనులు జరపడానికి వీలు లేదంటూ అక్కడ పనిచేస్తున్న వారిని బయటకు పంపించాడు. కొద్ది మందిని వెంటేసుకుని దేవాలయ పనులు ఎందుకు ఆపాలని ప్రశ్నించిన వారిపై దాడులకు పూనుకున్నాడు. బుర్రి నాగేశ్వరరావు, గుడిద నాగేశ్వరరావు, వంగాల నరేందర్ లపై దాడులకు తెగబడ్డాడు. గ్రామస్తుల సహకారంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆలయాన్ని పునరుద్ధరించాని నిర్ణయించుకుని మూహూర్తం చూసుకుని అన్ని పనులు పూర్తయిన సమయంలో ఇటువంటి దాడులకు పాల్పడడం శోచనీయమని గౌడ సంఘం పెద్దలు తెలిపారు. రాజకీయ కక్షతో దాడులకు పాల్పడ్డారని వారు ఆరోపించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**బాధితులకు సిపిఐ నేతల పరామర్శ...**

బాధితులను సిపిఐ నాయకులు పరామర్శించారు. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఏనుగు గాంధీ, తుమూ రోషన్‌కుమార్, మండల కార్యదర్శి వెంగల ఆనందరావు పరామర్శించిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంతమైన గ్రామంలో ఒక వ్యక్తి ఆదిపత్యం కోసం వ్యవసాయ ప్రధాన గ్రామంలో ఘర్షణలు సృష్టించడం సరికాదన్నారు. పాత కక్షలతోనే సిపిఐ నాయకులు బుర్రి నాగేశ్వరరావు తదితరులపై దాడులు చేశారని గతంలో నాగేశ్వరరావు చేతిలో ఓటమికి గురైన వెంకటేశ్వర్లు అప్పటి నుంచి పలుమార్లు దాడికి ప్రయత్నిస్తున్నారని సిపిఐ నాయకులు తెలిపారు. పోలీసులు పదే పదే ఘర్షణలకు పాల్పడుతున్న మందా వెంకటేశ్వర్లు ఆయన అనుచరులపై కఠిన చర్యలు తీసుకోని గ్రామంలో ప్రశాంతతను కాపాడడంతో పాటు అనుకున్న ముహూర్తానికే కంఠమహేశ్వర స్వామి పూజా కార్యక్రమాలు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.





## బదిలీ అయిన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి



**ప్రజాపక్షం/ బోనకల్ :** బదిలీ అయిన ఉపాధ్యాయులను ఈ విద్యా సంవత్సరం పాఠశాల చివరి పని దినం లోపు బదిలీ చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె. జంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రహ్మణపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బదిలీలు నిర్వహించి రిలీవ్ చేయకపోవడం వల్ల ఉపయోగం ఏముందని ఆయన ప్రశ్నించారు. బదిలీల కౌన్సిలింగ్ తేదీలను నిర్ణయించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయులకు సంబంధించి మధ్యంతరంగా నిలిచిపోయిన పదోన్నతుల కౌన్సిలింగ్‌ను పూర్తి చేయాలని జంగయ్య కోరారు. టెట్ ఉత్తీర్ణత మార్కులను 35 శాతానికి తగ్గించాలని, పదోన్నతుల ద్వారా ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్ల కొరతను నివారించ వచ్చునన్నారు. మీడియా సమావేశంలో యుటిఎఫ్ నాయకులు పారుపల్లి నాగేశ్వరరావు, రంజాన్, సుధాకర్, ఉద్దండు, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ, వినోదరావు తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ మధిర :** మండల పరిధిలోని మాటూరుపేట గ్రామంలో పాదచారులకు వేసవి దృష్ట్యా దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హన్మంతరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగా అప్పారావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెముచ్చు విజయరాజు సహకారంతో ఉచిత మంచినీటి సౌకర్యం కల్పించటం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్, నర్సింహారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మితిమీరుతున్న మట్టి మాఫియా ఆగడాలు





**-పట్టించుకోని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు**

**-ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న మట్టి వ్యాపారులు**

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని గట్టు సింగారం గ్రామంలో రైతుల పేరు చెప్పి చెరువులోని మొరం మట్టిని పగలు మరియు రాత్రి పూట జెసిపి సహకారంతో కొన్ని వందల మట్టి ట్రాక్టర్లను యదేచ్చగా తరలిస్తూ అక్రమ మట్టి వ్యాపారం నిర్వహిస్తున్నారు. గ్రామంలో మట్టి వ్యాపారం హద్దు లేకుండా పోయింది ఒక ట్రాక్టర్ మట్టి 500 నుండి 800 వరకు విక్రయిస్తున్నట్లు గ్రామస్తులు చెప్తున్నారు. నాకు పర్మిషన్ ఉంది అంటూ ఒక మట్టి వ్యాపారి అబద్ధాలు చెబుతూ అడ్డంగా మట్టి తోలకాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామ ప్రజలు అంటున్నారు. గ్రామములోని రైతులు పంట పొలాలకు నల్ల మట్టి తోలుకుంటే అభ్యంతరం లేదని గ్రామస్తులు తెలియజేస్తున్నారు కానీ మట్టి వ్యాపారి మాత్రం రైతుల పాస్ పుస్తకాలు పేరుతో ఈ మట్టిని రైతులకే తోలుతున్నామని సాకు సూపి మట్టి వ్యాపారం నిర్వహిస్తున్నారు. ఊరొకరిది పేరు ఒకరిది అన్నట్లు మసిపూసి మారేడు కాయ చేసి మట్టి వ్యాపారం మరింత ముందుకు తీసుకుపోతున్నాడని జెసిపి ఓనర్ మట్టి తవ్వకాలు విపరీతంగా చేసి లక్షల రూపాయలు దన్నుకోటం జరుగుతుందని తమ గ్రామానికి తన వల్ల ఒరిగిందేమీ లేదని ఇందులో పంచాయతీ కార్యదర్శి అయిన జోక్యం చేసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు. ఈ విషయాన్ని ఇరిగేషన్ మరియు రెవెన్యూ అధికారులకు గట్టుసింగారం గ్రామస్తులు తెలియజేసిన అంటి ముట్టినట్టుగా ఉంటున్నారని మట్టి తోలకంపై నిక్కచ్చిగా ఇదేంటని గ్రామస్తులు అడగగా సదరు మట్టితోలే జెసిపి ఓనర్ అధికారులకు నేను డబ్బులు ఇస్తున్నానని బహటంగానే చెప్తున్నాడు అని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి గట్టు సింగారం మట్టి మాఫియా నీ అరికట్టాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వెంకటేశ్వర్లు దశదిన కర్మకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/ మధిర :** మండల బిసి సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య మామ వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందారు. ఆదివారం జరిగిన దశదిన కర్మకు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హన్మంతరావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగా అప్పారావు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీసెల్ అధ్యక్షులు దారాబాలరాజు, నాయకులు కర్నాటి రామారావు, నిడమానూరి వంశీకృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బిట్రా ఉద్దండయ్యా, పుట్టా పుల్లారావు, గుండా వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములకు ఈవిఎంల తరలింపు

## రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములకు ఈవిఎం యంత్రాలను తరలిస్తున్నట్లు ఖమ్మం పార్ల మెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఈవి ఎంల మొదటి ర్యాండమైజేషన్ పిదప నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఈవిఎం గోడౌన్‌లోని ఈవిఎంలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్లలో ఏర్పాటు చేసిన ఈవిఎం స్ట్రాంగ్ రూములకు తరలింపు ప్రక్రియను ఆది వారం చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోడౌన్ తెరిచి ఆయా అసెంబ్లీ సెగ్మెంట్ల సహాయ రిటర్నింగ్ అధికారులకు వారి వారి అసెంబ్లీ సెగ్మెంట్లకు కేటాయించిన ఈవిఎం లను స్ట్రాంగ్ రూములకు టిఎస్ ఆర్టిసి కార్గో సర్వీసుల్లో పటిష్ట భద్రత తోతరలించినట్లు ఆయన తెలిపారు. ఖమ్మం, పాలేరు అసెంబ్లీ సెగ్మెం ట్లకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లులోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో, వైరా అసెంబ్లీ సెగ్మెంట్‌కు సంబంధించి వైరా బాలికల సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో, మధిర సెగ్మెంట్‌కు సంబంధించి మధిరలోని పాలిటెక్నిక్ కళాశాలలో, సత్తుపల్లి సెగ్మెంట్‌కు సంబంధించి జ్యోతి నిలయం హైస్కూల్‌లో స్ట్రాంగ్ రూము లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఖమ్మంజిల్లా పరిధిలో ఉన్న ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూములకు మొదటి ఈవిఎం ర్యాండమై జేషన్‌లో కేటాయించినవిధంగా ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్‌కు 440 బ్యాలెట్ యూనిట్లు, 440 కంట్రోల్ యూనిట్లు, 497 వివి ప్యాట్లు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్‌కు 359 బ్యాలెట్ యూనిట్లు, 359 కంట్రోల్ యూనిట్లు, 406 వివి ప్యాట్లు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్‌కు 312 బ్యాలెట్ యూనిట్లు, 312 కంట్రోల్ యూనిట్లు, 352 వివి ప్యాట్లు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్‌కు 332 బ్యాలెట్ యూనిట్లు, 332 కంట్రోల్ యూనిట్లు, 375 వివి ప్యాట్లు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్‌కు 364 బ్యాలెట్ యూనిట్లు, 364 కంట్రోల్ యూనిట్లు, 411 వివి ప్యాట్లు తర లించి భద్రపర్చడం జరుగుతుందని రిటర్నింగ్ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ట, డిఆర్వో ఎం. రాజేశ్వరి, ఆర్డివోలు గణేష్, రాజేందర్, తహసీల్దార్లు, వివిధ పార్టీల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ధైర్యాన్ని నింపేందుకే మోడల్ ఎంసెట్




**-ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత ప్రవేశం**
**-రేపు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్, నిట్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించేందుకు మోడల్ ఎంసెట్, నిట్ పరీక్షలను అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రేపు జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల రామ కృష్ణ తెలిపారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఇటి కాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్ పరీక్షల్లో విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు గురికాకుండా మోడల్ ఎంసెట్ మానసిక ధైర్యాన్ని కలిగిస్తుందన్నారు. 25 ఏళ్లుగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి మోడల్ ఎంసెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు విద్యార్థుల సమయం వృధా కాకుండా పరీక్షలు ఎలా రాయాలి అనేది కూడా చాలా ఉపయో గమన్నారు. వీటన్నింటిపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించే మోడల్ ఎంసెట్, నిట్ ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు బైపాస్ రోడ్డులోని గిరిప్రసాద్ భవన్ (ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాల యం)లో సంప్రదించాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 8106146993, 9666680674, 9398191241 నెంబర్లను సంప్ర దించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ, వంశీ, రాహుల్, హరికృష్ణ, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులకు రక్త దాతలే ప్రాణ దాతలు

**-రక్త దాన శిబిరంలో ప్రముఖ వైద్యులు గిరి సింహారావు**
**-వ్యాధిపై అవగాహనకు నెల రోజుల పాటు కార్యక్రమాలు**
**-సంకల్ప సంస్థ కోశాధికారి రవిచంద్ర**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** వేసవిలో రక్తం లేక తలసేమియా చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని ఈ తరుణంలో రక్తదాతలు వారికి ప్రాణదాతలుగా మారుతున్నారని ప్రముఖ వైద్యులు గిరిసింహారావు తెలిపారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని తలసేమియా డే కేర్ సెంటర్ (రితన్య ఆసుపత్రి) లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రముఖ వైద్యులు గిరిసింహారావు, డి. నారాయణమూర్తి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులను రక్షించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు చేస్తున్న కృషి ఎనలేనిదన్నారు. ప్రతిరోజు 10 మందికి పైగా చిన్నారులకు అవసరమైన రక్తసేకరణ కోసం సంస్థ బాధ్యులు పడుతున్న ఇబ్బందులు చూస్తున్నామన్నారు. వేసవిలో దాతలు స్పందిస్తే చిన్నారులను కాపాడిన వారవుతారన్నారు. సంస్థ కోశాధికారి పి. రవిచంద్ర మాట్లాడుతూ మే 8న ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నెల రోజులు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా రక్తదాన శిబిరాలు, ఉచిత మందుల పంపిణీ, తలసేమియా వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు, చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి తలసేమియా చిన్నారులందరికీ ఐరన్, హెచ్ఎల్ఏ పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. వ్యాధిని నిర్మూలించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించడంతో పాటు చిన్నారులకు సేవా కార్యక్రమాలను ఈ ఏడాది మరింత విస్తృతం చేస్తామని తెలిపారు. వేసవి దృష్ట్యా చిన్నారులకు రక్తం దొరకడం లేదని కోరిన వెంటనే ముందుకు వచ్చి రక్తదానం చేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షురాలు పి. పావని, బాధ్యులు టి. ఉదయ్‌భాస్కర్, టి. అనిత, ఎన్. ఉపేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు. రక్తదాన శిబిరంలో చిన్నారుల తల్లిదండ్రులు, బంధుమిత్రులు రక్తదానం చేశారు.

# భరత్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ సంతాపం






**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సిపిఐ నాయకుడు పగడాల మల్లేష్ కుమారుడు పగడాల భరత్ మృతి పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం నగరంలోని 14వ డివిజన్ కొత్తగూడెంలోని వారి స్వగృహంకు వెళ్లి పగడాల మల్లేష్ కుటుం బాన్ని పరామర్శించారు. భరత్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భరత్ మృతి అత్యంత బాధాకరమని, చిన్న వయస్సులోనే ఇలా జరగడం విచారకరమని పువ్వాడ తెలి పారు. భరత్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసా దించాలని భగవంతున్ని ప్రార్థించినట్లు పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. నివాళులర్పించిన వారిలో కార్పొరేటర్ కూరాకుల వలరాజు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేశ పరీక్ష ప్రశాంతం

**ప్రజాపక్షం/కల్లూరుః** ఖాళీగా ఉన్న ఆరు, ఏడు, ఎనిమిది, తొమ్మిది తరగతులలో ప్రవేశానికి గాను ఆదివారం కల్లూరు లోని గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 481 మంది విద్యార్థులకు గాను 73 మంది గైర్ హాజరు అయినట్లు ప్రిన్సిపాల్ శ్రీలత తెలిపారు.

## గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు లోని ఆదివారం మధ్యాహ్నం గుండెపోటుతో లారీ డ్రైవర్ మృతి చెందాడు. కల్లూరు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం కల్లూరు లోని ఎన్ ఎస్ పి లో ఒక హోటల్లో భోజనం చేసి లారీ ఎక్కుతుండగా గుండెపోటు రావడంతో ఎండి. ఖలీల్ (65) కింద పడిపోయాడు. దీంతో వెంటనే ఉన్న మరో లారీ డ్రైవర్ నరసయ్య ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు సూచించారు. అతనికి భార్య, పిల్లలు ఉన్నారు. లారీ అనకాపల్లి నుంచి సిద్దిపేట వెళుతుంది. లారీ డ్రైవర్‌ది కరీంనగర్ జిల్లా పగిడిపల్లి మండలం నామాపూర్ గ్రామం. అతని మృతి పట్ల కల్లూరు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ షాకీర్ తెలిపారు.

## పచ్చని రహదారి



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని వాచ్య నాయక్ తండ నుంచి బోడి మల్లె వద్ద వరకు కొర్లగూడెం నుంచి కల్లూరు వరకు, కల్లూరు నుంచి హనుమ తండ వరకు, చెన్నూరు నుంచి ముత్సారం వరకు రోడ్డు ఇరువైపులా హరితహారం లో భాగంగా వేసిన మొక్కలు చెట్లుగా మారి కొమ్మలు కప్పేసినట్లుగా ఉండటంతో వాహనదారులను ఆకట్టుకుంటుంది. వేసవిలోనూ చల్లటి గాలులు వాతావరణం ఈ రహదారి ఇస్తుంది. ఈ రహదారులలో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు ఆహ్లాదకరంగా ఉన్నట్లు ప్రయాణికులు తెలుపుతున్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పేరవంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989 90 పదో తరగతి బ్యాచ్ చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు కొన్ని సంవత్సరాలు తర్వాత కలుసుకోవడం పట్ల తమ జ్ఞాప కాలను నెమరు వేసుకున్నారు. పాఠశా లల నుంచి ఇతర ప్రాంతాలలో పలు రంగాలలో స్థిరపడి ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు చేస్తూ స్థిరపడినప్రతి ఒక్కరూ ఆదివారం పాఠశాలలో ఏకం కావడంతో ఒకరు నొకరు గత స్మృతులను గుర్తుకు చేసుకుంటూ ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు షేక్ మౌలాలి, పూర్వ విద్యార్థిని విద్యార్థులు సీతారాంరెడ్డి, వెంకట్రామిరెడ్డి, అప్పలరాజు, రామా రావు, జయప్రద, సుజాత, బద్రి, ప్రసాద్, రాందాసు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆనాటి గురువులను సన్మానించారు.

## చెరువులో ఇరుక్కున్న గేదెలు



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** మండలం లోని చెరువు మాదారం చెరువు శివారు లో బురదలో గేదెలు ఇరు క్కున్నాయి. పశువులు మేత కోసం వెళ్లి ప్రమాదవ శాత్తు బురదలో దిగబడ్డాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు గేదెలు నరకయాతన పడ్డాయి. కాగా వాటి తో పాటు వచ్చిన లేగ దూడ వాటి కోసం తాప్రతయం తో ఆరుస్తున్న దృశ్యం దయనీయంగా ఉంది. చెరువు లో బురద నుంచి గేదెలను బయటకు రావాలంటే చాలా కష్టంగా ఉండటంతో రాత్రి వరకు బయటకు తీయలేదు. పశువుల బాధలు వర్ణాతీతం

## నూతన వధువరులను ఆశ్వీరదించిన సీపీఐ నేతలు




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని బైరవునిపల్లి లో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి పోలంపల్లి నారాయణ కుమారుడు సైదులు కావ్య వివాహాం కు సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పోటు ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్, తాటి వెంకటేశ్వరరావు లు హాజరై నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు కనకబండి సీతారాములు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేబోయిన ఉపేందర్, పెద్దపాక వెంకట్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి లు మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాల్తీయ శ్రీనివాసరావు, మేకల పుల్లయ్య, రాయల మాధవరావు, కుంచం బిక్షం, ఆలేటి మహేష్,బాలిన నారాయణ, బొల్లం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గోశాలకు వంద వరిగడ్డి దిండ్లు.



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** స్తానిక సుగుణ బేకరి యాజమాని మాటూరి శేష గిరిరావు మనవరాలు ఉదయలక్ష్మి జన్మదిన సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం లోని ఖానాపురం గోశాలకు వంద వరిగడ్డి దిండ్లు ను ఉచితంగా అందించారు. పుట్టిన రోజు పేరుతో వృధా ఖర్చులు చేయకుండా, మూగజీవాలకు గడ్డి ని అందించిన మాటూరి సుబ్రహ్మణ్యంశ్రీదేవి, మరియు శేషగిరిరావు, సుగుణ లను వాసవి క్లబ్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు రేగూరి హనుమంతరావు, దోసపాటి శేఖర్, దోసపాటి రామయ్య, తెల్లాకుల జయశ్రీ, దోసపాటి కల్పన, కొత్తా కరుణ వంగవీటి సావిత్రి, తెల్లాకుల ఆశోక్, రాయపూడి ఉష తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం



**ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్:** సత్తుపల్లి ద్వారకపురి కాలనీ 7వ వీధిలో నిర్మాణంలో ఉన్న ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఆదివారం ఆలయ ముఖ మండపం, గర్భాలయానికి స్లాబ్ పోశారు. త్వరలో ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుని యంత్ర ప్రతిష్టాపన మహోత్సవం జపనున్నట్లు ఆలయ ట్రస్టు చైర్మన్, కార్యదర్శి సోమిషెట్టి శ్రీధర్, ఉబ్బల వెంకటేశ్వర రావులు తెలిపారు. నిర్మాణంలో ఉన్న ఆలయానికి వస్తు రూపేణ, నగదు రూపంలో దాతలు విరాళాలు ఇచ్చి సహకరించాలని ఆలయ నిర్మాణ పర్యవేక్షకులు ద్రోణంరాజు మల్లికార్జున శర్మ కోరారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి గాయత్రి మెస్ నిర్వహకులు ఎం నారాయణ రావు భోజనం ఏర్పాటు చేశారు. వల్లభ మిల్క్ సెంటర్ నిర్వాహకులు ములకాలపాటి శ్రీనివాస రావు పెరుగు బకెట్ వితరణ గా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్థల దాత రాగల చంద్రారెడ్డి, ట్రస్ట్ వైస్ చైర్మన్ లు తోట కిరణ్, గాదె నాగు, కోశాధికారి రాగల రమేష్ రెడ్డి, విష్ణు రెడ్డి, గంగ్ర విజయ సారధి రెడ్డి, వీరిశెట్టి ప్రవీణ్, కేశవ రెడ్డి, సూర్య ప్రకాష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ప్రజాపక్షం/సుజాతనగర్:** సుజాతనగర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. 1999 20000 సంవత్సరంలో 10వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆనాటి ప్రధానోపాధ్యాయులు కేశిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సుజాతనగర్‌లో చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదిగారని సంపాదించిన సంపాదనలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులకు ఎంతో కొంత మేలు చేయడం జరిగిందన్నారు. ఇలాంటి విద్యార్థులు వల్ల మన పాఠశాలకు ఎంతో మేలు జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి విద్యార్థులు 24 సంవత్సరాల తర్వాత ఆత్మీయ కలయక చేసుకుని ప్రతి ఒక్కరూ చాలా ఆనందపడుతూ పాత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ సరదాగా ఒకరినొకరు పుష్పగుచ్చాలు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామరాజు, విద్యార్థిని రేవతి, పూర్వ విద్యార్థులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలి

**రిటర్నింగ్ అధికారి విపి గౌతమ్**



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఎన్నికల ప్రక్రియ వేగవంతం చేయాలని ఖమ్మం పార్లమెంటు నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. ఆదివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో సహాయ రిటర్నింగ్ అధికారులతో లోక్‌సభ సాధారణ ఎన్నికల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల పనులు నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. మొదటి ర్యాండమైజేషన్ తదుపరి ఇవిఎం యంత్రాలు సంబంధిత అసెంబ్లీ సెగ్మెంట్ల స్ట్రాంగ్ రూంలకు తరలించినట్లు ఆయన తెలిపారు. మే 3, 4 తేదీల్లో ఈవిఎం ల రెండో ర్యాండమైజేషన్ కమిషనింగ్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఇందుకై కమిషనింగ్ కొరకు స్ట్రాంగ్ రూంకు దగ్గరలో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. కమిషనింగ్ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియపై అభ్యర్థులకు సమాచారం ఇచ్చి వారి సమక్షంలో చేపట్టాలన్నారు. ఈవిఎంల రవాణాలో హమాలీలకు అసెంబ్లీ సెగ్మెంట్ తెలిసేవిధంగా టీ షర్టులపై స్టిక్కర్లు వేయించాలన్నారు. ఓటరు స్లిప్పుల పంపిణీని ఈనెల 25 నుండి చేపట్టాలన్నారు. ఇంటింటికి పంపిణీ చేయాలని, బల్క్ పంపిణీ చేయరాదని ఆయన తెలిపారు. ఓటరు స్లిప్పుల పంపిణీలో సెక్టార్ అధికారులు పూర్తిగా భాగస్వామ్యమై పంపిణీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఓటరు స్లిప్పులతో పాటు ఓటర్ హెల్ప్‌లైన్, సి విజిల్, ఓటు ఎలా వేయాలో అవగాహన కల్పించాలన్నారు. సి విజిల్ డౌన్‌లోడ్ చేయించాలన్నారు. పోలింగ్ తేదీ, సమయం తెలియజేస్తూ పోలింగ్ స్టేషన్లకు వచ్చేలా ఓటర్లకు ఆహ్వానం పలకాలన్నారు. సెక్టార్ అధికారులకు వాహనాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అట్టి వాహనాలు సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రారంభించి సెక్టార్ అధికారులకు అప్పగించాలన్నారు. బూత్ లెవల్ అధికారులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. రెండు రోజుల్లో జిల్లాకు ఎపిక్ కార్డులు వస్తాయని మరో రెండు రోజుల్లో ఎపిక్ కార్డుల బట్వాడా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మే 3 నుండి హోం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించాలన్నారు. ఇందుకై సరిపోను టీముల ఏర్పాటు చేయాలన్నారు. హోం ఓటింగ్ టీములకు శిక్షణ ఇవ్వాలన్నారు. పోస్టల్ ఓటింగ్ ప్రక్రియ మే 3న ప్రారంభమవుతున్నందున దీనికి ముందు పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూము ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. రోజు వారి హోం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ భద్రపర్చుటకు, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమును తెరవడం, మూయడం చేయు సందర్భంలో అభ్యర్థులకు నోటీసులు ఇచ్చి వారి సమక్షంలో తెరవడం, మూయడం చేయాలన్నారు. వివిస్టి టీములని క్రియాశీలం చేయాలన్నారు. అనుభవజ్ఞులైన వీడియో గ్రాఫర్‌లను వివిస్టి టీములలో వినియోగించాలన్నారు. మేజర్ సభలు, కార్యక్రమాల్లో సహాయ వ్యయ పరిశీలకులు హాజరయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలను సందర్శించి కనీస మౌలిక సదుపాయాల కల్పన పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాఠశాలల్లో మంజూరు పనులు ఈనెల 23లోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. మే నెల 1, 2, 6, 7 తేదీలలో పోలింగ్ శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. క్రియాశీలకంగా ఉంటూ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, నగర పాలక సంస్థ కమిషనర్ ఆదర్శ్‌సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, యువరాజ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, డిఆర్డివో సన్యాసయ్య, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మపాలెంలో సీతారామ వీరాంజనేయస్వామి విగ్రహప్రతిష్ఠ



**ప్రజాపక్షం/కొణిజర్ల :** మండల పరిదిలోని అమ్మపాలెంలో నూతనంగా శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయం , వీరాంజనేయస్వామి ఆలయాలను నూతనంగా నిర్మించారు. ఆదివారం ఉదయం 8 గంటలకు వేదపారాయణం , రుద్రాభిషేకం , ధాన్యాదివాసం , కళాన్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలతో కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం ఉదయం 8 గంటలకు శ్రీ సీతలా పరమేశ్వరి శివాలయం మృత్యుంజయ సమేత ఆదిత్యాది నవగ్రహముల యంత్రమూర్తుల ప్రతిష్ట , గణపతి , సుబ్రమణ్యేశ్వరస్వామి , జంగనాగేంద్రనందీశ్వర ,స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుంది. ఉదయం 10 గంటల 44 నిమిషాలకు శ్రీ సీతారామలక్ష్మణ , భక్తాంజనేయస్వామి వారి దేవాలయంలో శి ఖర , జీవధ్వజ , యంత్ర మూర్తి ప్రతిష్టలు జరుగును , వీరాంజనేయస్వామి శిఖర , జీవధ్వజ , ప్రతిష్టలు జరుగును. శాంతి కళ్యాణము (రామకళ్యాణము , శివకళ్యాణము) గో వృషభ కళ్యాణము , దేవాలయ బలిహరణ , గోకుంభ జ్వాలా దర్శనము , కలశోధ్వాసన , అవభృదస్నానము , పండిత సర్కారము , ఆశ్వీరచన కార్యక్రమాలు జరుగును. ఈ విగ్రహప్రతిష్ట కార్యక్రమాలు గురువారం నుంచి ప్రారంభమై సోమవారం విగ్రహప్రతిష్ట , బొడ్రాయిప్రతిష్ట కార్యక్రమంతో ముగుస్తున్నాయి. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వేదపండితులు కేతముక్కల సురేష్‌కుమార్ , వ్యాకరణం కిషోర్‌శర్మ ల ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. ఆలయ కమిటి సభ్యులు కిలారు కిరణ్‌కుమార్ , వెంపటి పరుశురాములు , కోసూరి వెంకటలాలు , పొట్లపల్లి వెంకన్న , శవగాని సైదులు , పుప్పాల రామలింగం , జడమల్లేష్‌యాదవ్ , బొమ్మగాని భాస్కర్ లు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు తీర్థప్రసాద వినియోగం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మహిళలు కుంకుమపూజా కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పేదలకు కూడు గూడు ఉపాధి కల్పించలేని మోడీ

**-రాముడు పేరు చెప్పి ఓట్లు అడగటం సిగ్గుచేటు**
**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ**

**ప్రజాపక్షం/సత్తుపల్లి రూరల్:** దేశంలో కోట్లాదిమంది పేదలు కూడు గూడు ఉపాధి లేక ఇబ్బందులు పడుతుంటే 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న మోడీ వారికి కనీస సౌకర్యాలు కల్పించడం లో పూర్తిగా విఫలమయ్యారని కానీ దాన్ని విస్మరించి రాముడు పేరుతో ఓట్లు అడగటం సిగ్గుచేటు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ విమర్శించారు. సత్తుపల్లి మండలం చెరుకుపల్లిలో జరిగిన సిపిఐ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలు సామాన్యులకు ఒరిగిందేమీ లేదని కేవలం అదా నీ అంబానీలకు లక్షల కోట్ల రూపాయలు కట్టపెట్టి ఈ దేశాన్ని లక్షల కోట్ల అప్పుల్లో ముంచిన మోడీ నేడు రాముడి పేరుతో ఓట్ల అడగటం సిగ్గుచేటు కాదా అని ప్రశ్నించారు. తాముఅధికారంలోకి వస్తే ఈ దేశంలో పేదలకు ఇల్లు కట్టేస్తామని ఈ దేశంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వ రంగాన్ని కాపాడదామని చెప్పిన మోడీ నేడు దేశంలో ఉన్నటువంటి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను రైల్వే సింగరేణి ఎల్ఐసి బ్యాంకింగ్ విమానయానం విశాఖ ఉక్కు ఉక్కు తో పాటు దేశంలో 23 వేల కిలోమీటర్ల రోడ్లను ప్రైవేటు కంపెనీలకు అప్పగించిన మోడీ నేను రామాలయం కట్టాను ఓట్లు వేయండి అని అడగటం సిగ్గుచేటు అని ఆయన విమర్శించారు. రాముడు పేరుతో రాజకీయం చేస్తూ దేశంలో కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టి మళ్లీ గెలిచేందుకు ప్రయత్నిస్తున్న మోడీని మోడీకి మద్దతిస్తున్న పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి తూట్లు పొడిచి ప్రజాస్వామ్యాన్ని లౌకికవాదాన్ని లేకుండా చేసేందుకు ప్రయత్నం చేస్తున్న మోడీకి మే 13వ తేదీ జరిగే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులు అని మహాకవి గురజాడ అప్పారావు మాటలను గుర్తించి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు బిజెపి ఆర్ఎస్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ఈ దేశం ఈ దేశ సార్వభౌమత్వం విచ్ఛిన్నం కావడం తథ్యం అనే విషయాన్ని గుర్తించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సత్తుపల్లి మండల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం, తాటి కుమారి, శాఖ కార్యదర్శి తాటి చిన్న వీరభద్రం, మహిళా సమైక్య నాయకులు ఎస్.కె రంజాన్ బి, తాటి రాజమ్మ, గడ్డం వెంకటేష్, తాటి రాధా, తాటి రమేష్ ,తాటి నాగేంద్ర ,తాటి రత్తాలు, గడ్డం నాగలక్ష్మి , దారం రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భగభగ మండుతున్న ఎండలు..!

**-ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు**
**-ఇంట్లో ఉక్కపోత.. బయటికి వెళ్తే వడగాలులు**
**-దాహార్తితో అల్లాడుతున్న వన్యప్రాణులు**
**-శీతల పానీయాలకై పరుగులు**





**ప్రజాపక్షం/మణుగూరు:** భగభగమంటూ ఎండలు మండిపోతున్నాయి. ఎండ వేడి తాపాన్ని తట్టుకునేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఎండాకాలం ప్రారంభమైన తొలినాళ్లలోనే సూర్యుడి ప్రతాపం విరజిమ్ముతోంది. పెరిగిన ఉష్ణోగ్రతలతో ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇంట్లో నుండి బయటికి వెళ్లాలంటేనే భయాందోళనలకు గురౌతున్నారు. ఉదయం 7 గంటల నుండే ఎండ వేడిమి పెరుగుతూ మధ్యాహ్నం అయ్యే సరికి గరిష్ట స్థాయికి చేరుకుంటోంది. పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ప్రజలు కాలుష్య నివారణకు చర్యలు చేపట్టకపోవడంతో భూతాపం పెరిగిపోతోంది. ప్రతీ ఏడాది సున్నా నుండి ఒక డిగ్రీ వరకు ఉష్ణోగ్రతల్లో మార్పులు కనిపిస్తున్నాయని వాతావరణ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. సహజ సంపదలను కోల్పోయి ఎండ వేడికి గురయ్యేలా ప్రజల జీవన విధానం కొనసాగుతోంది. పెరుగుతున్న వేడి నుండి తట్టుకునేందుకు ప్రజలు వివిధ రకాల వస్తువులు, సేవించడం వంటి వాటికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ప్రతీ ఇంట్లో కూలర్లు, ఏసీలు రన్ అవుతూనే ఉన్నాయి. ఉదయం, రాత్రి వేళల్లో ఎండ వేడిమి తగ్గకపోవడంతో ఎలక్ట్రానిక్ వస్తువుల వినియోగం కూడా పెరిగిపోయింది. మధ్యాహ్న సమయంలో వివిధ పనులు రీత్యా బయటికి వెళ్లాలంటే హడలిపోవాల్సి వస్తోంది. మధ్యాహ్న సమయంలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజు రోజుకు ఎక్కువగా నమోదుకావడంతో వేడిమి తాపాన్ని చల్లార్చుకునేందుకు ప్రజలందరూ శీతల పానీయాలకై పరుగులు పెడుతున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో కొబ్బరిబోండాలకు, తాటి ముంజలకు, శీతల పానీయాల విక్రయ కేంద్రాలకు గిరాకీ పెరిగింది. పట్టణాల్లో, గ్రామాల్లో సైతం ఇదే వేడిమి కొనసాగుతోంది. పల్లెల్లో పనులు లేకపోవడంతో ఎక్కువ మంది ఇళ్లకే పరిమితమవుతు న్నారు. పట్టణాల్లో కూలీ పనులకు వెళ్తున్న వారు, భవన నిర్మాణ కార్మికులు, వివిధ రకాల చిరు వ్యాపారాలు చేసే వారు ఎండ వేడితో నానా ఇబ్బందులు పడుతున్నారు. మధ్యా హ్న సమయంలో విశ్రాంతి పొందేందుకై యత్నిస్తున్నారు. సింగరేణిలో ఎండలు మండుతున్న కార్మికుల పని వేళల్లో మార్పులు చోటుచేసుకోలేదు. ఓసి క్వారీల్లో సైతం మరింత వేడిమి రాజేస్తోంది. ఏ వస్తువును తాకిన చేతులు బొబ్బలెక్కుతున్నాయంటూ కార్మికులు వాపోతున్నారు. కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి అయితే చెప్పనలవి కాకుండా ఉందని గగ్గోలు పెడుతున్నారు. విశ్రాంతి సమయం కూడా ఇవ్వడం లేదంటూ ఆరోపిస్తున్నారు. సింగరేణి యాజమా న్యం పని వేళలు మార్చాల్సిన అవసరం ఉందంటూ కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎండ వేడిమిని తట్టుకునేందుకు అవసరమైన రెస్ట్ షెల్టర్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. 45 డిగ్రీలు దాటితే అన్ని శాఖలు సమన్వయం చేసుకుని ఎండ తాపాన్ని తగ్గించే చర్యలు చేపట్టి ప్రజలను కాపాడాల్సి ఉంది. ఆ దిశగా ఏ శాఖ కూడా స్పందించకపోవడంతో ప్రజలకు ఎండ వేడిమి నుండి ఉపశమనం కలిగే పరిస్థితి లేదు. మానవ మనుగడకు ఎండ వేడిమి ఇబ్బందులు కలిగిస్తుండగా వన్యప్రాణుల దాహార్తిని తీర్చే వారు లేక మూగజీవాలు రోధిస్తున్నాయి. భూగర్భ జలాలు అడుగంటడం, బావుల్లో, చెరువుల్లో నీరు లేకపోవడం, అటవీ ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాల్లో సైతం నీరు లేకపోవడంతో వన్యప్రాణులు బహిరంగ ప్రదేశాల్లోకి దాహార్తి కోసం వస్తూ ప్రమాదాల బారిన పడుతున్నాయి. అటవీశాఖ అధికారులు సైతం వన్యప్రాణుల దాహార్తిని తీర్చేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండుతున్న ఎండల వల్ల చిరు ప్రాణులైన పక్షులు, కీటకాలు మంచినీటి వసతిని ఇంటి పై భాగాల్లో, ఆరు బయట ప్రాంతాల్లో ఏర్పాటు చేసి వాటి దాహార్తిని తీర్చాలంటూ జంతు ప్రేమికులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారిపై సంచరించే మూగజీవాలకు నీరు దొరకక షాపు షాపుకు ప్రదక్షిణలు చేస్తున్నాయి. వాటి దాహార్తిని కూడా తీర్చేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఎండ వేడిమిని తట్టుకునేందుకు డాక్టర్ల సూచనలు పాటిస్తూ అత్యవసరమైతే తప్ప బయటికి రాకుండా ఉంటే మేలని, చిన్నారులు, వృద్ధుల విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటూ వడదెబ్బ నుండి రక్షణ పొందాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండ వేడిమి తగ్గుదలకు అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఆయా శాఖల అధికారులపై ఉంది. ఏ మేరకు చర్యలు చేపడతారో వేచి చూడాలి మరీ.

# అకాల వర్షంతో పంటలు ఆగమాగం





**-లబోదిబోమంటున్న రైతన్నలు**
**- మా కష్టాలు ఎవరికి చెప్పాలంటూ ఆవేదన**

**ప్రజాపక్షం/కరకగూడెం:** అకాల వర్షంతో పంటలన్నీ ఆగమాగం అవుతున్నాయని రైతన్నలు లబోదిబోమంటున్నారు. మా కష్టాలు ఎవరికి చెప్పాలంటూ ఆవేదన చెందుతున్నారు. మండల పరిధిలోని మొత్తం మీద మిర్చి సాగును సుమారు 3000 ఎకరాల్లో చేస్తున్నారు. అసలే మిర్చితోటలో నల్లి పురుగు వలన మొత్తం పూత పోయే కుంట సెల్లు మొత్తం రోగాల బారినపడి రైతులు ఏం చేయాలో అర్థంకాని నేపథ్యంలో చేతికొ చ్చిన మిర్చి పంటలను పంట అకాల వర్షం వలన మొత్తం తడిసి నేల మట్టమై ఒదని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాకు పంటలు చేతికి వచ్చిన మిర్చి పంటల మొత్తం నేలమట్టం అయ్యాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 3000 ఎకరాలలో మిర్చి పంటలను రైతన్నలు వేశారు. అత్యధికంగా తాటిగూడెం, భట్టుపల్లి, రేగళ్ళ, చొప్పాల, చిరుమళ్ల, పద్మపూరం, గొల్లగూడెం, రఘునాధపాలెం పరిధిలోనే మిర్చి సాగు చేస్తున్నారు. ఇప్పటికే వైరస్ సోకడంతో పెట్టుబడి భారం అధికమైన దిగుబడి తగ్గి దిగులున్నా మిర్చి రైతు నోటి కాడ కూడును ఆకాల వర్షం తన్నుకుపోయింది. ఈ సంవత్సరం వాతావరణం సహకరించగా చాలా మిర్చి తోటలని వదిలేశారు. ఈ పరిస్థితి చూసి పలువురు రైతులు కన్నీ రు మున్నీరవుతున్నారు. అకాల వర్షంతో జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రైత న్నలు తెలుపుతున్నారు. రైతన్నలు అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోతే అధికారులు మాత్రం కనీసం పంట నష్టం వివరాలు కాని, కనీస సూచనలు గాని రైతులకు తెలిపిన దాఖలాలు లేవు. ఇటువంటి పరిస్థితుల్లో అధికారులు మండలంలో ఉన్నారా? లేదా అనే విషయం ఇప్పుడు చర్చనీయాంశమైంది. సుడిగాలితో కురిసిన వాన అన్నదాత గుండెల్లో రైళ్ళు పరిగెత్తిస్తున్నాయి.చేతి కొచ్చిన సమయానికి వర్షాల వలన మొత్తం నేల మట్టమైన రైతులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కొన్ని మిర్చి తోటలు కోతకు సిద్ధంగా ఉన్న మిర్చి తోటలు నెలవారిపోయాయి. చీడపీడలతో వానదిగుబడి తగ్గి కొంత నష్టపోయిన అన్నదాత యాసంగిలో రెండో పంటగా అత్యధిక విస్తరణలో వరి సాగు ప్రారంభం కోతకొచ్చిన సమయంలో ఇలా జరగటంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు.

## మణుగూరు మున్సిపాలిటీలో మంచినీటి కటకట




**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు మండలం మున్సిపాలిటీ పరిధిలోని భగత్ సింగ్ ప్రాంతంలో మంచినీరు లేక స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఒక రోజు వస్తే మరొక రెండు రోజులు మంచినీరు రావడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం మంచినీటి సమస్య గురించి ఖాళీ బిందెలతో రోడ్లపైన నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మంచినీటి సమస్య గురించి భగత్ సింగ్ నివాసులు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ నివాసులు మాట్లాడుతూ మంచినీరు ఒక రోజు వస్తే మరొక రెండు రోజులు రావడం లేదని ఆరోపించారు. మున్సిపాలిటీ అధికారులు మంచినీటి సమస్యను ఏమాత్రం పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. సమస్యను పట్టించుకోకుండా మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి ఇంట్లో చుక్క నీరు లేకుండా ఎలా బ్రతకాలని అధికారులను నిలదీస్తున్నారు. మంచినీరు లేక చిన్న పిల్లలు విలవిలలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు పట్టించుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## నల్ల బ్యాడ్జీలతో మైనింగ్ స్టాఫ్ నిరసన



**ప్రజాపక్షం/మణుగూరు:** పీకే ఓసి టులో విధులు నిర్వహిస్తున్న ఓవర్ మెన్‌ను క్వారీ నుండి బయటకు పంపించడాన్ని నిరసిస్తూ మైనింగ్ స్టాఫ్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీ రామ్ శంకర్‌కి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి సురేందర్ కుమార్ మాట్లాడుతూ అనుక్షణం రక్షణను పాటిస్తూ ఉత్పత్తి ఉత్పాదకతలలో కీలక పాత్ర వహించేది మైనింగ్ స్టాఫ్ అని, అటువంటి సూపర్వైజర్ ను వారి విధుల నుండి బయటికి పంపించడం సరైంది కాదని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతూ మెమోరాండం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో దార సుకుమార్, గుర్రం సూదీప్, కోడి శ్రీనివాస్, డి. రమేష్, కె సతీష్, రాజకుమార్, కె. కుమారస్వామి, ఏ. వెంకటేశ్వర్లు, డి. కార్తీక్, యం. ప్రసాద్, బి. అశోక్, సంతోష్, నవీన్, రాజకిరణ్, జి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్‌లో భారీ వర్షం



**ప్రజాపక్షం/సుజాతనగర్:** ఏప్రిల్ నెల ప్రారంభమైనప్పటినుండి ఎండ వేడిమికి తట్టుకోలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న వేళ సుజాతనగర్ మండలంలో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఉదయం నుండి ఉక్కపోతతో అల్లాడుతున్న ప్రజలు సాయంత్రం వేళ ఒక్కసారిగా ఉరుములు మెరుపులతో, ఈదురు గాలులతో మొదలై భారీ వర్షం కురిసింది. దీంతో వాతావరణం చల్లబడటంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. మొక్కజొన్న పంట వేసిన రైతులు ఈదురు గాలులతో పంట కింద పడిపోవడంతో పంట తడిసిపోయింది. దీంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## వైరా మున్సిపాలిటీలో ముమ్మరంగా ఓటుపై అవగాహన




**ప్రజాపక్షం/వైరా:** జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశముల మేరకు ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా వైరా మున్సిపాలిటీలో మున్సిపాల్ కమీషనర్ సిహెచ్.వేణు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాల్ కమీషనర్ వేణు మాట్లాడుతూ 100% ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా స్వీప్ మోడల్ అధికారి ఆధ్వర్యంలో ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లావ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో ఓటర్ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మే13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతిఒక్కరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రాంతాల ప్రజలు, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైరా మున్సిపాలిటీలో సరికొత్త దందా..!




**ఓనర్ ఆఫ్ ది ప్రిన్సెస్ ఉంటే రిజిస్ట్రేషన్ చేస్తారా..?**

**ప్రజాపక్షం/వైరా :** వైరా మున్సిపాలిటీ పరిధిలో ఇంటి నెంబర్లు ఓనర్ ఆఫ్ ది ప్రిన్సెస్‌తో ఉంటే అలాంటి ఇంటి నెంబర్లతో ఎలాంటి రిజిస్ట్రేషన్లు చేయకూడదని, కాని మున్సిపాలిటీలోని కొందరు వ్యక్తులు నిబంధనకు విరుద్ధంగా ఓనర్ ఆఫ్ ది ప్రిన్సెస్ ఉన్న ఇళ్ళను సైతం రిజిస్ట్రేషన్లు చేయించారు. మున్సిపాలిటీ పరిధిలోని లాలాపురంతో పాటు పలు వార్డుల్లో ఇలాంటి ఓనర్ ఆఫ్ ది ప్రిన్సెస్ ఉన్న ఇళ్ళు రిజిస్ట్రేషన్ చేయించడం ఇప్పుడు ఒక దుమారాన్ని లేపుతుంది. అదేవిధంగా ఇటీవల కాలంలో ఇందిరమ్మ ఇళ్ళ డాక్యుమెంట్లతో ఇంటి నెంబర్లకు ఇటీవల ఆన్‌లైన్ కూడా చేశారు. కాని ఆ డాక్యుమెంట్లు నకిలీ ధృవపత్రాలను గ్రహించిన అధికారులు మూడు ఇళ్ళు ఆన్‌లైన్‌లో రిజెక్ట్ చేశారు. అసలు మున్సిపాలిటీలో ఏం జరుగుతుంది. ఈ సరికొత్త దందాకు తెర లేపింది ఎవరు? దీని వెనుక ఎవరెవరు ఉన్నారు. ఇటీవల కాలంలో మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలతో పెద్ద ఎత్తున ఇంటి నెంబర్లు, రిజిస్ట్రేషన్ జరిగాయని ఆరోపణలు లేకపోలేదు. ఇదే సమయంలో ఓనర్ ఆఫ్ ది ప్రిన్సెస్ ఉన్న ఇళ్ళు రిజిస్ట్రేషన్ చేయడం కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అటు నకిలీ ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు ఇటు ఓనర్ ఆఫ్ ది ప్రిన్సెస్ పేరుతో రిజిస్ట్రేషన్లు చేయించడం వెనుక ఉన్న సూత్రధారి ఎవరు. ఎందుకంటే ఇప్పటికే మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండి పడటంతో పాటు నకిలీ ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలతో మ్యుటేషన్ చేసి ఇంటి నెంబర్‌కు పంపిస్తున్నారు. ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడనే సామెత ఇప్పుడు మున్సిపాలిటీలో కనిపిస్తుంది. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో జోక్యం చేసుకొని ముటేషన్ ఇళ్ళు ఏ విధంగా రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. దానికి సంబంధించి సబ రిజిస్టర్ కార్యాలయానికి ఓనర్ ఆఫ్ ది ప్రిన్సెస్ ఉంటే రిజిస్ట్రేషన్‌లు చేయూడదని ఏమైనా నోటీసులు పంపించారా అనేది కూడా తెలియాల్సి ఉంది. ఒకవేళ నోటీసులు పంపించిన రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారి అనేది కూడా వెలుగులోకి రావాల్సిన అవసరం ఉంది. ఏది ఏమైనా జరుగుతున్న పరిణామాలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారరో వేచిచూడాల్సిందే.

# నామ ప్రచార రథాలు ప్రారంభం



**ప్రజాపక్షం/ చింతకాని :** ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ చింతకాని మండలానికి సంబంధించిన రెండు ప్రచార రథాలను పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య ఆదివారం చింతకాని మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈసందర్భంగా పెంట్యాల పుల్లయ్య మాట్లాడుతూ మే 13న జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థిగా నామాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ 100రోజుల పాలనలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పర్సగాని తిరుపతికిషోర్, పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావు, వైస్ ఎంపిపి గురిజాల హన్మంతరావు, మాజీ ఎంపిపి పొనుగోటి రత్నాకర్, వేముల నర్సయ్య, అంబటి వెంకటేశ్వర్లు, షబ్బీర్ ఖాన్, జానీమియా, ఆదాం, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# రేపే చేగోమ్మలో 500 మామిడి ఫలాసయానికి వేలం

**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని చేగోమ్మ గ్రామంలో గల పాలేరు నియోజకవర్గ స్థాయి ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ ప్రభుత్వ నర్సరీ నందు రేపు అనగా ఏప్రిల్ 23న 500 మామిడి పలాసయానికి వేలంపాట నిర్వహించునున్నట్లు ఖమ్మం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి బివి రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి వేలంపాటలో పాల్గొనవలసి ఉంటుందని ప్రభుత్వ నిబంధనలు తెలిపారు అవి, 1.వేలంలో పాల్గొనదడిచినవారు ముందుగా ఏప్రిల్ 23 .2024 నా 3 వేల రూపాయలు అక్షరాల 3000 రూపాయలు నగదు డిపాజిట్ చెల్లించవలెను. 2.తమ యొక్క బిడ్ ను బహిరంగ వేలం ద్వారా తెలియపరచవలనన్నారు. 3 బహిరంగ వేలంలో ఎక్కువ మొత్తము పైకం (బిడ్) పెట్టిన వారికి మాత్రమే అనుమతించబడునున్నారు. 4. వేలంలో నెగ్గిన వారు పాట మొత్తంలో సగం సొమ్ము నగదును వెంటనే చెల్లించవలెనని అట్లు చెల్లించని ఎడల అతని పాట రద్దు చేసి వెంటనే రెండో వ్యక్తికి మొదటి వ్యక్తి పాడిన కౌలు మొత్తం అనుమతించబడునని మొదటి వ్యక్తి కి డిపాజిట్ తిరిగి ఇవ్వబడదని తెలిపారు.5. పూర్తి సొమ్మును ఏప్రిల్ 28. 2024 లోపు చెల్లించవలెనని మొత్తం సొమ్ము చెల్లిస్తేనే పంట కోయుటకు అనుమతించబడునున్నారు. 6.మామిడి పంట వేలం పరిమితి 2024 జులై వరకే ముగుస్తుంది అన్నారు. 7.పంట కాపలా వేలంలో నెగ్గిన వారే భరించవలనని తెలిపారు. 8.పంట కాలములో చెట్లకు ఏ విధమైన నష్టం వాటిల్లిన అట్టి నష్టమును యావత్తు ఉద్యాన శాఖ ద్వారా నిర్ణయించబడిన ప్రకారం పాటదారుడు చెల్లించాలన్నారు.9. వేలం తేదీ నుండి ఫలవృక్షము ల సస్యరక్షణ నీటి యాజమాన్యం ఉద్యాన శాఖ ద్వారా నిర్ణయించబడిన ప్రకారం పాటాదారుడు చెల్లించవలెనన్నారు. 10.ప్రకృతి వైపరీత్యాల ద్వారా సంభవించు నష్టములకు ఎలాంటి బాధ్యత ఉద్యాన శాఖకు ఉండదని తెలిపారు. 11.ఈ వేలం పాటను ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి నడుచుకోవలసి ఉంటుందని ఖమ్మం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల శాఖ అధికారి బివి రమణ ఒక ప్రకటనలో తెలిపారు.

# వృద్ధులకు అన్నదానం, వస్త్ర దానం



**ప్రజాపక్షం/దమ్మపేట:** అశ్వారావుపేట పట్టణంలోని అమ్మ సేవా సదనం, మందలపల్లి రామాలయం వద్ద అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు కుమార్తె డాక్టర్ తాటి మహాలక్ష్మి ద్వితీయ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు తాటి రవి కుమార్‌తో కలిసి వృద్ధులు మరియు అనాధలకు అన్నదానం, వస్త్రదానం చేశారు. అలాగే అమ్మ సేవాసదనం నిర్వాహకురాలు అనసూర్యకి 10,000/ల నగదును అందజేశారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా నా భార్య తాటి రత్నకుమారి, నా కుమార్తె డాక్టర్ తాటి మహాలక్ష్మి ల పేరు మీద సేవ చేయాలని ఆకాంక్ష ఉందని, అలానే నా తర్వాత నా కుమారుడు కూడా సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంకిత మల్లికార్జున రావు, యూఎస్ ప్రకాష్, మాజీ సర్పంచ్ పొట్ట రాజులు, మైలవరం మల్లి, మోటూరి మోహన్, శ్రీరామ్ మూర్తి, ఆరేపల్లి గోవింద్, సంపూర్ణ, హరి, శ్రీను, వెంకన్న, ప్రతాప్, మాజీ సర్పంచ్ లు బైటి రాజేష్, వాడే నాగరాజు, సోయం చిన్నారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలవేళ జోరుగా బెల్ట్ షాపుల నిర్వహణ

**-కూసుమంచి మండలంలో 450 బెల్ట్ షాపులు**
**-మండలంలో కనిపించని ఎన్నికల నిబంధనలు**
**-అధిక ధరలకు మద్యం అమ్మకాలు**
**-చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు**





**ప్రజాపక్షం/కూసుమంచి :** మండలంలోని 41 గ్రామ పంచాయతీలలో 450 బెల్ట్ షాపులు అనుమతి లేకుండా నిర్వహించడం ఈ బెల్ట్ షాపులు ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అధికంగా ఒక్కో కోటరుకు 20 రూపాయలు చొప్పున బీరుకైతే 25 నుంచి 30 రూపాయల వరకు ఈ వేసవికాలంలో నిరంతరం నిత్య కళ్యాణం పచ్చ తోరణాన్ని మరిపించే విధంగా అక్రమ వ్యాపారం నిర్వహించటం గమనర్హం. గ్రామాల్లో మేజర్ మైనర్ తరతమ వయసు తో నిమిత్తం లేకుండా మద్యం అందుబాటులోకి రావడం విస్మయానికి గురిచేస్తోంది. ప్రస్తుతం ఎన్నికలు సమయంలో కూడా ఈ బెల్ట్ షాపులకు నిబంధనలు వర్తించకపోవడం గమనర్హంగా ఉన్నది. బెల్ట్ షాపులు నిర్వహణకు సూత్రధారులు మండల వైన్ షాప్ నిర్వాహకులుగా ప్రజలు భావిస్తున్నారు. మేమున్నాము మీకేం పర్వాలేదు అంటూ బెల్ట్ షాపులకు భరోసా ఇస్తూ అధిక ధరలతో మద్యాన్ని అమ్ముకోవడం అలవాటుగా మారిపోయింది. అధిక ధరలైన లోకల్ మద్యాన్ని మాత్రమే కూసుమంచి మండలంలోని బెల్టు షాపులలో అమ్ముకోవాలని ఒక వేళా అదే మద్యాన్ని కొద్దిగా ధర తగ్గించి తక్కువ రేటుతో వేరే చోట నుండి కూసుమంచి మండలానికి మద్యాన్ని ఏ ఒక్క బెల్ట్ షాపు వారైనా తెచ్చినట్లయితే ఆ యొక్క బెల్ట్ షాపులపై ప్రభుత్వ అధికారుల కంటే ముందుగానే కూసుమంచి మండల లో సిండికేట్ అయిన వైన్స్ వారు దాడులు నిర్వహించి వారిని నడ్డి విరిగేలా చేయటం వారి ఆగడాలను ఆపే ప్రభుత్వ అధికారులు ఎవరూ లేకపోవడం సిండికేట్లకు కలిసొచ్చే కాలమైంది. వైన్ షాపులు సిండికేట్ గా మారిపోయి అధిక ధరలకు అమ్ముకుంటున్న ఎక్సైజ్ అధికారులు మాత్రం గ్రామాల్లోకి రావడం లేదు వాటిని నియంత్రించట్లేదని చెప్పడానికి సాక్షాత్తుగా ప్రతి గ్రామములో బెల్ట్ షాపు వద్ద దొరికే మందే నిదర్శనంగా సాక్ష్యంగా మిగులుతుందని చెప్పటానికి మరొకటి ఏమీ లేకుండా పోయింది. అంటే ఒక రకంగా ఎక్సైజ్ అధికారులు లేరనే గ్రామాల్లో యువతలో చర్చ జరుగుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తు నుంచి మద్యం మత్తు నుంచి మేల్కొని గ్రామాల్లో విచ్చలవిడి గా అధిక ధరలకు అడ్డగోలుగా అమ్ముతున్న మద్యం అమ్మించే వారిపై ముందుగా తర్వాత గ్రామాల్లో అమ్మే వారిపై కూడా చర్యలు తీసుకోవాలని మహిళలు యువత కోరుతున్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్ళను పేదవారికి పంచాలి



**ప్రజాపక్షం/దమ్మపేట:** డబుల్ బెడ్రూం ఇళ్ళను పేదవారికి పంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ఇప్పటి బిఆర్ఎస్ డబల్ బెడ్ రూమ్ అనే బూటకపు మాయ మాటలతో 40 ఇళ్లకు. శంకు స్థాపన చేసి,అర కొరగా 20 ఇళ్లు నిర్మించి, మిగిలినవి గాలికి వదిలేసిందన్నారు. కొత్తగా ప్రజా మార్పుతో ఏర్పడినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ఇళ్లను నిర్మించి పేదవారికి పంచాలని. సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ పేదల మనిషిగా, పేదల కష్టాలు తెలిసిన మనిషిగా వారు ప్రత్యేక శ్రద్ధ వహించి జూన్ 15వ తేదీలోగా ఆ ఇళ్లను నిర్మించి, వాటికి బిల్లులు మంజూరు చేయించి, ఎమ్మెల్యే సమక్షంలో పేదవారికి పంచాలని, లేని పక్షంలో జూన్ 20వ తేదీన సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కూకలకుంట సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగళ్ళమూడి శివకృష్ణ,. మండల సహాయ కార్యదర్శులు బత్తుల సాయి, యార్లగడ్డ మణికంత, ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెజవాడ రాము, గాజుబోయిన కృష్ణవేణి, ఎస్ కే జాన్ బి తదితరులు పాల్గొన్నారు.

# కనుమరుగవుతున్న చింత చెట్లు..!





**ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి:** అన్నపురెడ్డిపల్లి మండలంలో అనగనగా ఒకప్పుడు చింతచెట్టు ఉండేదని అని చెప్పుకునే కథ మండలంలో ఏర్పడనున్నది. వివరాలు ఇలా ఉన్నాయి. అన్నపురెడ్డిపల్లి మండల ఏజెన్సీ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా ఏళ్ల తరబడి మండల కేందరలో ఉన్నటువంటి అటవీ ప్రాంతంలో, గ్రామాలలో చింత చెట్లు ఎక్కువగా కనపడేవి. ఈ చింత చెట్ల వలన వచ్చేటువంటి చింతపండును ఆధారంగా చేసుకొని గిరిజన వాసులు వేసవి కాల సమయంలో తమ జీవనాన్ని కొనసాగిస్తూ ఉండేవారు. ఇటు గిరిజన వాసులకు, గిరిజన ఇతరులకు గ్రామాల్లో నివసించే ప్రతి వారికి చుట్టు పక్కల ఉన్నటువంటి చింత చెట్లతో వచ్చేటువంటి చింతపండును విక్రయించుకొని లేదా ఇండ్లలో ఉపయోగించుకుంటూ లబ్ది పొందుతూ ఉండేవారు..అసలు చింతపండు ఎవరికి చేదు..అటువంటి పరిస్థితులకు భిన్నంగా ఈనాటి కాలంలో చింత చెటట్లు కనుమరగయిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనికి కారణం ఎవరు...అసలు ఏం జరుగుతోంది..అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో ఉన్నటువంటి చుట్టుపక్కల గ్రామాలలో పొలం గట్ల మీద చేను చిలక గట్ల వెంబడి చింత చెట్లు విరివిగా ఉండేవి. ఇటువంటి పరిస్థితుల్లో గత కొన్ని సంవత్సరాలుగా ఏజెన్సీ మండల కేంద్రంలో ఇటుక బట్టీల ప్రారంభం కావడం జరిగింది. అసలు ఏజెన్సీలో ఇటుకబట్టిలకు అనుమతులు ఎవరు ఇచ్చారు...ఇదంతా అధికారులు లంచాలు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తూ ఉండటం వలన ఇటుక బట్టీలు నిర్వహించేవారు అనధికారికంగా వారి స్వప్రయోజనాల కోసం మండల కేంద్రంలో ఉన్నటువంటి చింత చెట్లను ఎక్కడపడితే అక్కడ నరికి ఇటుక బట్టీలను కాల్చడం కోసం వాడుతున్నారు. ఇటువంటి సమయంలో ఎవరైనా అధికారులు వారికి అడ్డుగా వెళ్లితే వారు చెప్పే సమాధానం మేము ఫలానా రైతు పొలం గట్టుమీదను చిలకల గట్టుమీదను నరుక్కున్నామని చెప్పుకుంటూ పక్కనే ఉన్న అటవీ ప్రాంతంలో ఉన్న చెట్లను కూడా నరికి వేసుకుంటూ చీకటి మాటన, పక్కదోవ పట్టిస్తూ తరలించుకుంటున్నారు. అటు అటవి ప్రాంతంలోనూ ఇటు రైతుల వద్ద ఉన్న చెట్లను కూడా నరికి వేస్తూ పర్యావరణానికి తీరని లోటును చేకూరుస్తున్నారు. ఉపాధి నిచ్చే చెట్టును నరికివేస్తూ ఇటుక బట్టీలను కాలుస్తూ పర్యావరణంలో కాలుష్యాన్ని పెంచడంలో ఇటుక బట్టి నిర్వాహకులు వారి పాత్రను వారు పోషిస్తున్నప్పటికీ అధి కారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. పర్యావరణ దినోత్సవం నాడు మాత్రం...ఫోటోలకు ఫోజులిచ్చుకుంటూ పర్యావర ణాన్ని కాపాడాలంటూ ప్రభుత్వ అధికారులు అనేక కార్యక్రమాలు చేప డుతూ పత్రికల్లో అటు టీవీ కార్యక్రమాలలో మాత్రం ఉపన్యాసాల ద్వారా వార్తలు దంచి కొడుతుంటారు. ఇది ఇలానే కొనసాగితే రానున్న కాలంలో మన భావితరాల వారికి అనగనగా ఒకప్పుడు చింత చెట్టు ఉండేది అని చెప్పుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది, కనుక ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఇటువంటి చర్యలను నిరోధించవల సిందిగా...చింత చెట్లకు రక్షణ కల్పించవలసిందిగా మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# గోవింద్రాల వాసికి విద్యా విభాగంలో డాక్టరేట్



**ప్రజాపక్షం/కామేపల్లి:** ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ పరిశోధకుడు, గిరిజన గురుకుల సొసైటీ పరిధిలోని మహబూబాబాద్ జిల్లా దామరవంచ గురు కులంలో టీజీటి మాథ్స్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న హట్కర్ బాలాజీకి ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎం రాములు విద్యా విభాగంలో శుక్రవారం డాక్టరేట్ ప్రకటించారు. ఏ కంప రేటివ్ స్టడీ అమాంగ్ ట్రైబల్ అండ్ నాన్ ట్రైబల్ హైయర్ సెకంటరీ స్టూడెంట్స్ ఇస్ దేయిర్ కెరిర్ అవర్నేస్ అండ్ అకాడమిక్ మోటీవేషన్ అనే అంశం మీద ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ ప్రొఫెసర్ డి బలరాములు పర్యవేక్షణలో సిద్ధాంత పరిశోధన పూర్తి చేశారు. ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం లోని గోవిందరాల గ్రామానికి చెఉందిన హట్కర్ బాలాజీ 2018 సంవ త్సరం వరకు ప్రసిద్ధి గాంచిన భద్రాద్రి కొత్తగూడెంలోని గిరిజన ఉపా ధ్యాయ విద్యా కళాశాల బీఈడీ భద్రాచలంలో మాథ్స్ పెడగాజీలో అధ్యాపకుడిగా సేవలు అందించి మంచి పేరు సంపాదించారు. అనం తరం 2018 గురుకుల నియామక పరీక్షలో టీజీటి మాథ్స్‌లో ఉద్యోగం రావడంతో వెళ్ళిపోయారు. ఓవైపు ఉద్యోగం చేస్తూనే 2019 సంవత్స రంలో మైసూర్‌లోని రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ మైసూర్‌లో గైడెన్స్ అండ్ కౌన్సిలింగ్ అనే అంశంపైన పరిశోధన చేసి పూర్తి చేశారు. దానితో పాటు గిరిజన గురుకు లాల నాటి కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, డిప్యూటీ సెక్రటరీ ప్రస్తుత టిఎస్‌పిఎస్‌సి డాక్టర్ నవీన్ నికోలాస్‌లా ఆదేశాల మేరకు పూర్తి చేశారు. దీంతో గిరిజన గురుకులాల సొసైటీ ఆధ్వర్యంలో స్టడీ చేసి డాక్టరేట్ పట్టాను పొందినందుకు బాలాజీకి గిరిజన గురుకుల సొసైటీ ఉద్యోగులు అభినందించారు. గిరి జన గురుకులంలోనే విద్యాభ్యాసం చేసి గిరిజన గురు కులంలోనే ఉద్యోగం రావడంతో పాటు గిరిజన గురు కులంలోనే ఉద్యోగం చేస్తూ డాక్టరేట్ పట్టాను పొందడం ఎంతో సంతో షాన్ని ఇచ్చిందని బాలాజీ తెలిపారు. గిరిజన విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తయారు చేయడమే నా లక్ష్యమని, వాళ్లకు నా సేవలను వినియోగిస్తాను అని ఈసందర్భంలో తన ఆలోచనను పంచుకున్నారు. విద్యా విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేసేందుకు సహకరించిన మెంటర్ ప్రొఫెసర్ డి బలరాములుకి, ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగ ఆచార్యులకు, గురుకులకు, తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు, దామరవంచ గురుకుల కళాశాల పాఠశాల ఉపాధ్యాయ బృందానికి డా హట్కర్ బాలాజీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# తునికాకు రేటుపై కుదిరిన ఒప్పందం



**ప్రజాపక్షం/గుండాల :** తునికాకు రేటు పెంపుదల పోరాట కమిటి, తునికాకు కాంట్రాక్టర్స్ మధ్య ఆదివారం మండలంలోని వెన్నెల బైలు గ్రామంలో జరిన చర్చల్లో గత సంవంత్సరం కంటె అదనంగా 2పైసలు పెంచడం జరిగింది. గత సంవతసరం 50ఆకుల తునికాకు కట్టకు 3రూపాయల ఒక్క పైస ఉండగా ఈ సంవత్సరం 3రు, మూడు పైస లకు ఒప్పందం కుదిరింది. కల్లేదారుకమీషన్,హ్యాడ్లింగ్‌చార్జిలు గతసం వత్సరం అమలులో ఉన్న రు.302 రేటుకు అదనంగా పది శాతం పెంచారు. తునికాకు సేకరణ సమయంలో ప్రమాదానికి గురైన వారికి కాంట్రాక్టర్స్ ప్రథమ చికిత్స చేయించి ,మెరుగైన వైద్యం కోసం వాహన సదు పాయం కల్పించి, ప్రభుత్వ ఇన్స్‌రెన్స్ అమలు అయ్యేవిదంగా కాంట్రాక్టర్స్‌మరియు ప్రజాప్రథినిదులు కృషిచేయాలని ఒప్పందంలో పేర్కొన్నారు. ఈ నిబందనలు ఈ క్రింది యూనిట్లకు వర్తిస్తాయి, 1, గుండా, 2 సాయనపల్లి, 3,నీలాద్రిపేట, 4, గంగారం, 5,కంబాలపల్లి ఎ,బిసి. 6, కాచనపల్లి, 7, సుదిమల్ల, 8, దనియాల పాడు, 9, కొమ రారం, 10, శెట్టిపల్లి, 11, యానంబైలు ఎ,బి,సి,డి.12, పాల్వంచ వైల్డ్ లైఫ్. జరిగిన చర్చల్లో సిపిఐ పార్టి జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాష,తుడుం దెబ్బ నాయకులు గుంపిడి వెంకటేశ్వర్లు, ఎన్డి పార్టి నాయ కులు అవునూరిమధు,మురళిక్రిష్ణ, (ప్రజాపంథ్రమాస్‌లైన్) మాచర్ల సత్యం, ఈసంశంకర్. ఇంకా కుల సంఘాల నాయకులు నిత్యానందం, దుర్గం లక్ష్మి నారాయణ, కాంట్రాక్టులు సర్వోత్తమరెడ్డి, ముంతజీమ్‌లు ఖుద్దూస్, అజ్జు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం



**ప్రజాపక్షం/కామేపల్లి:** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటామని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రముఖ సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు అన్నారు. ఆదివారం మండలం లోని పండితాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుం బాల ఇళ్లకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామం లోనూతన దంపతులను ఆశీర్వదించారు. ఇటీవల జరిగిన బిఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల మధ్య జరిగిన ఘర్షణలో జైలుకు వెళ్లి వచ్చిన పలువురిని కలిసి వారికి ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటు పడుతుందని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించబోతుందని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని కాబోయే ప్రధాని రాహూల్ గాంధీనేనని అన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు మేకపోతుల మహేష్, బండి ఉపేందర్, హరిచంద్రనాయక్, బండి లక్ష్మి నర్స్, బత్తుల వీరబాబు, మొగిలి ముత్తిలింగం, గుగులోత్ రవి, మొగిలి శ్రీను, బత్తుల పెద్దరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు వాసవిక్లబ్ చేయూత



**ప్రజాపక్షం/గుండాల :** గత మూడురోజుల క్రితం మండలపరిదిలోని పోతిరెడ్డి గూడెం గ్రామా నికి చెందిన పది మంది రైతులకు చెందినమొక్కజొన్నపంట ఎరగడి మంటలకు కాలి తీవ్రంగా నష్టపోయిన వారికి గుండాలకు చెందిన వాసవిక్లబ్ గ్రీన్‌ఫీల్డ్ అధ్యక్షులు మానాల వెంటేశ్వర్లు ఆదివారం రైతులను పరామర్శించి , జరిగన నష్టాన్ని అడిగి తెలుసుకొని , రానున్న వ్యవసాయ సీజన్లో రైతులకు 80 కట్టాల యూరియాను అందచేస్తానని రైతులకు భరోసా ఇచ్చారు. రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రైతులు, మానాల ప్రనీత్ పాల్గొన్నారు.

# వివాహా వేడుకలో పాల్గొన్న తాటి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలోని జగన్నాధ పురం గ్రామంలో పామర్తి వెంకటేశ్వర రావు కుమారుడు గోపి వివాహా వేడు కలో మాజీ ఎంఎల్‌ఏ తాటి వెంకటే శ్వర్లు పాల్గొని, వరుడుని ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందజేశారు. ఈకా ర్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్య క్షులు మోరంపూడి అప్పారావు, రాము, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పోతు గంటి క్రాంతి, మాజీ సొసైటీ ఛైర్మన్ కరుటూరి కృష్ణ, మాజీ సర్పంచ్ బైటి రాజేష్, సోయం చిన్నారి, గాదెగోని వెంకటేష్ గౌడ్, తనం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# యాకోబును పరామర్శించిన మారెళ్ళ



**ప్రజాపక్షం/ తల్లాడ :** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొరకొప్పు యాకోబు కాలుకు ఇటీవల గాయమైంది. ఈ నేపథ్యంలో ఆయన ఖమ్మం మమత హాస్పటల్‌లో ఆపరేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ అభివృద్ధి కమిటీ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు ఆదివారం ఖమ్మం వెళ్లి యాకోబును పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట అన్నారుగూడెం మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్, మల్లిడి శేషయ్య ఉన్నారు.